# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 30.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 235 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


మహాత్మా గాంధీ వర్ధంతి

గురువారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 6-10. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి సాయంత్రం 4-10 వరకు. నక్షత్రం: శ్రవణం ఉదయం 7-15 వరకు, తదుపరి ధనిష్ఠ తెల్లవారుజామున 5-50 వరకు. వర్జ్యం: ఉదయం 11-01 నుంచి పగలు 12-31 వరకు. రాహుకాలం: పగలు 1-54 నుంచి పగలు 3-19 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-36 నుంచి ఉదయం 11-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-08 నుంచి పగలు 3-53 వరకు. అమృతకాలం: రాత్రి 8-03 నుంచి రాత్రి 9-33 వరకు. మాఘ మాసం ప్రారంభం.

## మధ్యములే ఉత్తములు!



**తోబుట్టువుల కన్నా ఉత్తమ లక్షణాలు**

**సమాజం పట్టించుకోకున్నా అన్నింటిలో ముందంజ**

**తాజా సర్వేలో వెల్లడి**

> 7

**పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..**



పారిశ్రామిక కారిడార్ కోసం భూసేకరణపై రోటిబండతండాలో బుధవారం నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో 'మా పొలాల జోలికి రాకండి' అంటూ అధికారులను వేడుకుంటున్న గిరిజన మహిళ

# లగచర్ల రైతుపై మళ్లీ పిడుగు!

## భూసేకరణకు మరోసారి కాలుదువ్వుతున్న కాంగ్రెస్ సర్కార్

జాతీయస్థాయిలో సంచలనం సృష్టించిన లగచర్ల రైతుల తిరుగుబాటు తర్వాత కూడా రేవంత్ సర్కార్ వారి భూములను వదిలేలా కనిపించడంలేదు. రైతుల్లో ఆగ్రహం చల్లారకముందే మరోసారి భూసేకరణ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఫార్మా పేరిట బలవంతంగా భూములు గుంజుకునేందుకు సిద్ధమై, తీవ్ర ప్రజావ్యతిరేకతను చవిచూసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు మరోమార్గంలో తన ప్రయత్నాలను మొదలుపెట్టింది. ఫార్మా క్లస్టర్ ప్రయత్నాన్ని విరమించుకున్నట్టే కనిపించిన సర్కారు.. ఇప్పుడు 'పారిశ్రామిక కారిడార్' పేరిట ఉద్రిక్తతలు తగ్గని ఆ పల్లెల్లో మళ్లీ భూసేకరణకు సిద్ధమైంది. రైతులు తమ పొలాలు ఇవ్వబోమని చెప్తున్నా.. పోలీసు బలగాలను గ్రామాల్లో మోహరించి భయానక వాతావరణం సృష్టిస్తున్నది. తద్వారా రైతులను లొంగదీసుకునేందుకు అన్ని ఒత్తిళ్లనూ ప్రయోగిస్తున్నది.

### ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట ప్రభుత్వం మరో యత్నం

**లగచర్ల, రోటిబండతండాలో పోలీసుల మోహరింపు**

**31 నుంచి భూముల సర్వేకు అధికారుల సన్నాహాలు**

**రెండు గ్రామాల్లో దుద్యాల తహసీల్దార్ సమావేశం**

**'దండం పెడతాం.. మా పొలాల జోలికి రావద్దు..'**

**రైతుల వేడుకోలు.. భూములిచ్చిందుకు ససేమిరా**

కొడంగల్, జనవరి 29: లగచర్ల ఉదంతంతో వెనక్కి తగ్గినట్టు కనిపించిన రేవంత్ సర్కారు.. ఈసారి మరోముసుగులో రైతుల నుంచి భూసేకరణకు ప్రయత్నిస్తున్నది. భూములివ్వని పాపానికి సుమారు రెండున్నర నెలలుగా లగచర్ల రైతులు జైళ్ల చుట్టూ తిరుగుతున్నారు. మానసిక క్షోభ నుంచి వారి కుటుంబాలు నేటికీ కోలుకోలేదు. ఉద్రిక్తతల నుంచి ఆ గ్రామాలు ఇంకా తేరుకోకముందే సర్కారు మరోసారి క వ్వింపు చర్యలకు దిగుతున్నది. వారి నుంచి భూసేకరణకు ఒత్తిడి పెంచుతున్నది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండ లం హకీంపేట, > 5వ పేజీలో

# పచ్చని ఇంట అప్పుల చిచ్చు

**రుణమాఫీ కాలేదు.. ఆసరా పింఛను రాలేదు**

**సకాలంలో భరోసా ఇవ్వని కాంగ్రెస్ సర్కారు**

## పెద్దదిక్కు కోల్పోయి ఆగమైన రైతు కుటుంబం



హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచరలో అప్పుల బాధ భరించలేక 2024, మార్చి 9న ఆత్మహత్య చేసుకున్న రైతు పిట్టల సుధాకర్ ఫొటోతో భార్య విజయ, కొడుకు రాహుల్, తల్లి వెంకటమ్మ

**రుణభారంతో ఆత్మహత్య చేసుకున్న సుధాకర్**

**ఇంటిదిక్కు ముఖం చూపెట్టని అధికారులు**

**కర్మకాండలకూ తల్లడిల్లిన కుటుంబసభ్యులు**

**భారంగా బతుకు వెళ్ల దీస్తున్న భార్యాపిల్లలు**

**కేసీఆర్ తెచ్చిన రైతుబీమాతోనే కొంత ఊరట**

**రైతు పిట్టల సుధాకర్ కుటుంబం దీనగాథ**

ఉన్నంతలో రంది లేకుండా బతికిన ఆ ఇంట వ్యవసాయం కోసం చేసిన అప్పులు చిచ్చుపెట్టాయి. పచ్చగా కళకళలాడిన వారి కుటుంబాన్ని ఆగం చేశాయి. సకాలంలో రైతు భరోసా అందక, రుణమాఫీ కాక అప్పులతో పాటు మిత్తీలు పెరిగిపోయి ఇంటిపెద్ద పురుగుల మందుతాగి ప్రాణాలు వదలడంతో అతడి భార్యాపిల్లలు రోడ్డున పడ్డారు. అతడి అంత్యక్రియలకూ తల్లడిల్లిన కుటుంబీకులు, ఇప్పుడు కనీసం తిండికి లేక గోస పడుతున్నారు. ఆదుకోవాల్సిన పాలకులు, అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో తమ బతుకులు ఎట్ల గడవాలని దిక్కులు చూస్తున్నారు. గతంలో కేసీఆర్ సర్కార్ అమలు చేసిన రైతుబీమా కింద రూ.5 లక్షల సాయం తప్ప ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ నుంచి ఆ కుటుంబానికి రూపాయి కూడా అందలేదు. పాలకుల నుంచి కనీసం పరామర్శలూ దొరకలేదు. > 5

### వరంగల్ జిల్లాకు నేడు రైతు కమిటీ

**రైతు ఆత్మహత్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై సంగెం మండలంలో అధ్యయనం** > 5

**బాధిత కుటుంబాలను పరామర్శించనున్న మాజీ మంత్రులు హరీశ్, నిరంజన్‌రెడ్డి**



హుజూరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి సంబురాలు చేసుకుంటున్న దళితబంధు లబ్ధిదారులు

# చెర వీడిన దళితబంధు

### ఎట్టకేలకు ఫ్రీజింగ్ తొలగించిన సర్కార్

- **10,408 మందికి 334.63 కోట్లు విడుదల**
- **కలెక్టర్లకు ఎస్సీ కార్పొరేషన్ ఎండీ ఆదేశాలు**
- **ఏడాదిగా బ్యాంకుల్లోనే మూలుగుతున్న నిధులు**
- **బహుళ యూనిట్ల లబ్ధిదారుల నిరీక్షణకు తెర**
- **ఫలించిన బీఆర్ఎస్ పోరు.. లబ్ధిదారుల్లో హర్షం**

ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం దిగిరావడంతో దళితబంధు నిధులకు మోక్షం కలిగింది. లబ్ధిదారుల ఖాతాల ఫ్రీజింగ్‌ను సర్కార్ ఎత్తివేసింది. లబ్ధిదారులు, వారి తరఫున బీఆర్ఎస్ పోరాటానికి ఫలితం దక్కింది. రెండోవిడత దళితబంధు నిధులపై విధించిన ఫ్రీజింగ్‌ను ఎత్తివేయడంతో దళిత కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 10,408 మంది దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నది. ఈ మేరకు రూ.334.63 కోట్ల నిధులను లబ్ధిదారులకు విడుదల చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఎండీ నుంచి ఆదేశాలు వెళ్లాయి. > 5

# ఆ 4 పథకాలు ఆగినట్టే!

### రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు

ప్రారంభించిన నాలుగు పథకాలకు బ్రేక్

కోడ్ గురించి తెలిసే 26న ప్రారంభించారా?

మూడు రోజులకే పరిమితమైన హడావిడి

ఈ ఏడాదంతా వరుసగా ఎన్నికలే

1. రైతు భరోసా
2. ఇందిరమ్మ ఇండ్లు
3. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,
4. రేషన్ కార్డులు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన నాలుగు పథకాలకు బ్రేక్ పడింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో నిబంధనల ప్రకారం ఆ పథకాలను నిలిపివేయాల్సి ఉంటుందని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. దీంతో ప్రారంభించిన 3 రో జులకే ఆ పథకాలు మూలన పడ్డాయన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసీ.. తూతూ మంత్రంగా పథకాలను ప్రారంభించిన రేవంత్ సర్కార్ అమలుకు ముందే కోడ్ వంకతో వాటిని పక్కన పెట్టేందుకు సిద్ధమైందని ప్రచారం జరుగుతున్నది. ఈ ఏడాదంతా వరుసగా ఎన్నికలు ఉండటంతో ఆ పథకాలు ఇప్పట్లో అమలయ్యే అవకాశమే లేదన్న చర్చ జరుగుతున్నది. రైతు భరోసా పథకం అమలు విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆది నుంచే అన్నదాతలను మోసగిస్తున్నది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతుబంధు నిధులను > 2వ పేజీలో

**ఫిబ్రవరి 2లోగా కుటుంబ సర్వే**

## తుది నివేదిక

క్యాబినెట్ సబ్‌కమిటీకి ఇవ్వాలన్న సీఎం

హైదరాబాద్, జనవరి29 (నమస్తే తెలంగాణ): సమగ్ర ఇంటింటి సర్వేకు సంబంధించిన తుది నివేదికను ఫిబ్రవరి రెండో తేదీలోగా క్యాబినెట్ సబ్‌కమిటీకి అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రణాళిక విభాగం > 6వ పేజీలో

## ఢిల్లీలో ఫ్రీ బస్సు మిస్సు!

**అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇవ్వని కాంగ్రెస్** > 7

**కర్ణాటక, తెలంగాణ అనుభవాలతో వెనకడుగు**

# కుంభమేళాలో తొక్కిసలాట

**30 మంది మృతి | 60 మందికి గాయాలు**

**మౌని అమావాస్య నాడు మహా విషాదం**

త్రివేణిసంగమం ఘాట్ ప్రాంతంలో ఘటన

అమృత ఘడియల్లో స్నానానికి పోటెత్తిన భక్తులు

భక్తుల మధ్య తోపులాటతో విరిగిన బారికేడ్లు

ప్రయాగ్‌రాజ్‌కు ఒక్కరోజే 10 కోట్ల మంది


వీఐపీలపైనే ప్రభుత్వం ధ్యాస.. విపక్షాల ధ్వజం

మహాకుంభ్‌నగర్, జనవరి 29: మహాకుంభమేళాలో తీవ్ర విషాదం చోటుచేసుకున్నది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం ఘాట్ వద్ద భక్తుల మధ్య తొక్కిసలాట చోటుచేసుకున్నది. పవిత్ర మౌని అమావాస్య నాడు స్నానమాచరించాలనే భక్తుల తాపత్రయం, రద్దీని అదుపు చేయడంలో యంత్రాంగం వైఫల్యం కారణంగా మంగళవారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. ఈ విషాద ఘటనలో దాదాపు 30 మంది మరణించగా, మరో 60 మంది > 7వ పేజీలో



ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం ఘాట్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తమ వాళ్లను కోల్పోయి రోదిస్తున్న కుటుంబసభ్యులు

# 3 ఎమ్మెల్సీ స్థానాలకు 27న ఎన్నికలు



షెడ్యూల్ విడుదల చేసిన ఎలక్షన్ కమిషన్

- **నోటిఫికేషన్:** ఫిబ్రవరి 3
- **నామినేషన్‌కు తుది గడువు:** ఫిబ్రవరి 10
- **నామినేషన్ల పరిశీలన:** ఫిబ్రవరి 11
- **నామినేషన్ల ఉపసంహరణ:** ఫిబ్రవరి 13
- **పోలింగ్:** ఫిబ్రవరి 27
- **పోలింగ్ సమయం:** ఉ. 8 నుంచి సా. 4 వరకు
- **ఓట్ల లెక్కింపు:** మార్చి 3వ తేదీ

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర శాసనమండలిలోని మూడు స్థానాలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. వీటిలో రెండు ఉపాధ్యాయ స్థానాలు కాగా, ఒకటి గ్రాడ్యుయేట్ స్థానం ఉన్నాయి. వీటి ఎన్నికకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను వచ్చేనెల 3న విడుదల చేయనున్నట్టు ఈసీ బుధవారం వెల్లడించింది. ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ప్రస్తుతం మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల స్థానం నుంచి జీవన్‌రెడ్డి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం > 2వ పేజీలో



# ఇస్రో@100

- విజయవంతమైన వందో ప్రయోగం
- 46 ఏండ్లలో 100 ప్రయోగాలు చేపట్టిన ఇస్రో
- వీటిల్లో పీఎస్ఎల్వీ ద్వారానే 62 మిషన్లు > 7
- ఐదేండ్లలో మరో వంద ప్రయోగాలు లక్ష్యం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 | 109 | 190 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 131 | 216 |

Conditions Apply.

Issued in the interest of consumers


# 'మెడికల్ పీజీ' ఆగమాగం

**నివాస ఆధారిత పీజీ మెడికల్ కోటా రద్దు**

**మెరిట్‌తోనే అడ్మిషన్లు ఉండాలి: సుప్రీంకోర్టు** > 6

**స్థానిక కోటా రద్దుతో రాష్ట్రంపై తీవ్ర ప్రభావం**

**తెలంగాణ బిడ్డలకు తగ్గనున్న అవకాశాలు**

**రాష్ట్రంలో పీజీ వైద్యుల కొరత ఏర్పడే అవకాశం**

**భవిష్యత్తులోనూ 'ఇన్ సర్వీస్' కోటాకు ముప్పు**

**గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలపై దుష్ప్రభావం**

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో సుప్రీంకోర్టు స్థానిక కోటాను రద్దు చేయడంతో తెలంగాణపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో 2,700 పీజీ మెడికల్ సీట్లు ఉన్నాయి. ఇందులో 50 శాతం ఆల్ ఇండియా > 6వ పేజీలో

# పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్

## 22+16+5

**ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులు**

**ఎల్లారెడ్డిలో భోజనం వికటించి వాంతులు చేసుకున్న విద్యార్థులు** > 3

**సూర్యాపేట హాస్టల్‌లో అనారోగ్యానికి గురైన విద్యార్థులు**